


# తెహెల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 104 | గురువారం ,21 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

# ఐటీ రంగం విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్..



తేహెల్కా న్యూస్: ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్--కరీంనగర్--వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు -2లో

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు



**కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి**

**కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న**

**కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్**

తేహెల్కా న్యూస్: నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు.విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. -2లో

# సరస్వతీ అంత్య పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు..

## భక్తులకు సీఎం శుభాకాంక్షలు



తేహెల్కా న్యూస్: సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు.పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు -2లో

# తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

- తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక



# బండి భగీరథ్ పోక్సో కేసు..

**మరో సెక్షన్ ను జత చేసిన పోలీసులు**

-కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్చాఫ్ చేసిన భగీరథ్

-ఫోన్ లోని డేటాను డిలీట్ చేసిన వైనం

-సాక్ష్యాలను ధ్వంసం చేసిన సెక్షన్ జత చేసిన పోలీసులు



తేహెల్కా న్యూస్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కీలక సాక్ష్యాలను మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్చాఫ్ చేసిన నిందితుడు, పరారీలో ఉన్న సమయంలో పథకం ప్రకారం తన అత్యాధునిక ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడమే కాకుండా, సోషల్ మీడియా అకౌంట్లను కూడా మాయం చేశాడు.అరెస్ట్ అనంతరం పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో సిమ్ కార్డ్ లేకపోవడం, ఫోన్ ఖాళీగా ఉండటంతో.. సాక్ష్యాలను ధ్వంసం చేసిన నేరం -2లో



# వరంగల్ జంట హత్యల కేసు.. నిందితుడికి మరణశిక్ష

-2024 జులై 10న జంట హత్యలు

-చెన్నారావుపేట మండలం చింతల తండాలో ఘటన

-హంతకుడు మరణించేంత వరకు ఉరి తీయాలని తీర్పు వెలువరించిన జడ్జి

తేహెల్కా న్యూస్: వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక పాశవిక జంట హత్యల కేసులో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జె. మైత్రేయి నిందితుడికి మరణశిక్ష విధిస్తూ చారిత్రాత్మక తీర్పు వెలువరించారు. 2024 జులై 10 అర్ధరాత్రి వేళ, చెన్నారావుపేట మండలం చింతల తండాలో జంట హత్యల ఘటన చోటుచేసుకుంది. గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు -2లో

# మండుతున్న ఎండలు..

## రేవంత్ కీలక సూచనలు

-తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండలు

-అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్న సీఎం

-వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్యం అందించేలా వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశం




# సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు

-66 మందిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు

-ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా వారిని అరెస్టు చేసిన పోలీసులు

-13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించిన సైబర్ క్రైమ్ పోలీసులు

-1,194 ఘోస్ట్ సిమ్ కార్డుల గుర్తింపు

# జనగణనలో కులగణన చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ హర్షం

తేహెల్కా న్యూస్:జనగణనలో కులగణన చేపట్టాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు తీర్పును టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతించారు. సామాజిక, ఆర్థిక అసమానతలను సరిచేయడానికి కులగణన అత్యంత అవసరమని -2లో

# సరస్వతీ పుష్కరాలు,నేడు తొలి స్నానం కాళేశ్వరంలో ఈ సారి ప్రత్యేకంగా!!

-సరస్వతిస్వామి ప్రారంభించగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

-తొలిరోజు పుష్కర స్నానం

-12 రోజుల పాటు జరిగే అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి




తేహెల్కా న్యూస్:సరస్వతి అంత్య పుష్కరాలకు సర్వం సిద్ధమైంది. కాళేశ్వరం త్రివేణ సంగమ తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. గురువారం ఉదయం 5.43 నిమిషాలకు కంచి

## నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు

నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## మండుతున్న ఎండలు.. రేవంత్ కీలక సూచనలు

జిల్లాల్లో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జిల్లా కలెక్టర్లకు తగిన దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎండల తీవ్రతను తట్టుకునేందుకు వీలుగా ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను భారీగా అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బకు గురైన బాధితులకు ఆసుపత్రుల్లో తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశిస్తూనే, పట్టణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు చేయకుండా సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు..

## సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు..

ఆపరేషన్ ఆక్టోబస్ 3.0లో భాగంగా సైబర్ నేరగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న 66 మందిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 13 రాష్ట్రాల్లో దాడులు నిర్వహించారు. ఘోస్ట్ సిమ్ కార్డులతో దేశవ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరాలు చేసినట్లు గుర్తించారు. పద్దెనిమిది బృందాలతో ఏడురోజుల పాటు ఈ ఆపరేషన్‌ను కొనసాగించగా, 1,194 ఘోస్ట్ సిమ్ కార్డులను గుర్తించి, వాటిలో 544 కార్డులను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాలలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. సైబర్ నేరగాళ్ళకు 20 మంది పీవోఎస్ ఏజెంట్లు సహకారం అందించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో 10 మంది వోడాఫోన్ ఐడియా, ఏడుగురు ఎయిర్‌టెల్, ముగ్గురు జియో పీవోఎస్ ఏజెంట్లను అరెస్టు చేశారు. సిమ్ కోసం వచ్చిన వారికి తెలియకుండా మరో సిమ్ యాక్టివేట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.

## వరంగల్ జంట హత్యల కేసు..

వరంగల్ జిల్లాలో చోటుచేసుకున్న ఒక పాశవిక జంట హత్యల కేసులో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జె. మైత్రేయి నిందితుడికి మరణశిక్ష విధిస్తూ చారిత్రాత్మక తీర్పు వెలువరించారు. 2024 జులై 10 అర్ధరాత్రి వేళ, చెన్నారావుపేట మండలం చింతల తండాలో జంట హత్యల ఘటన చోటుచేసుకుంది. గుండెంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మేకల నాగరాజు (బన్నీ), తండాకు చెందిన దీపికను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే నాగరాజు ప్రవర్తన నచ్చక దీపిక పుట్టింటికి వచ్చేయడంతో, తన భార్యను దూరం చేశారనే పగతో నాగరాజు కక్ష పెంచుకున్నాడు. అర్ధరాత్రి వేళ కత్తితో దీపిక కుటుంబంపై విచక్షణా రహితంగా దాడి చేయగా.. ఆమె తల్లి సుగుణ అక్కడికక్కడే, తండ్రి శ్రీను ఆసుపత్రి మార్గమధ్యంలో మృతి చెందారు. తీవ్ర గాయాలైన దీపిక, ఆమె సోదరుడు మదన్ ప్రాణాలతో బయటపడ్డారు. నెక్కొండ సీఐ శ్రీనివాస్ పక్కా సాక్ష్యాధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా, బాధితుల తరఫున స్పెషల్ పీపీ బృందాదేవి వాదించారు. నిందితుడి చర్య అత్యంత పాశవికమైనదని, సమాజంలో ఇలాంటి నేరగాళ్లకు జీవించే హక్కు లేదని స్పష్టం చేస్తూ.. నిందితుడు నాగరాజుకు మరణించే వరకు ఉరిశిక్ష అమలు చేయాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# ఐటీ రంగం విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్..

'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ..**

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# సరస్వతీ అంత్య పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు..

పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు.

పుష్కరాల ప్రారంభం

మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది.

30 నుంచి 40 లక్షల మంది భక్తుల అంచనా

12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది.

భక్తుల కోసం ప్రత్యేక సదుపాయాలు

23 ప్రాంతాల్లో భారీ పార్కింగ్ సదుపాయాలు

245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ ఏర్పాటు

90 షటిల్ బస్సులతో రవాణా సదుపాయం

ఘాట్‌ల వద్ద చలువ పందిళ్లు, కాయర్ మ్యాట్లు

అందుబాటులో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు

500 ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు

300 మంది వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపులు

అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధం

భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు.

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. మరో సెక్షన్ ను జత చేసిన పోలీసులు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్ కీలక సాక్ష్యాలను మాయం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన వెంటనే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన నిందితుడు, పరారీలో ఉన్న సమయంలో పథకం ప్రకారం తన అత్యాధునిక ఐఫోన్‌లోని డేటాను, కీలక వీడియోలను డిలీట్ చేయడమే కాకుండా, సోషల్ మీడియా అకౌంట్లను కూడా మాయం చేశాడు. అరెస్ట్ అనంతరం పోలీసులు ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, అందులో సిమ్ కార్డ్ లేకపోవడం, ఫోన్ ఖాళీగా ఉండటంతో.. సాక్ష్యాలను ధ్వంసం చేసిన నేరం కింద పోలీసులు ఈ కేసులో అదనంగా బీఎన్ఎస్ సెక్షన్ 238ను (గతంలో ఐపీసీ 201) జోడించారు. చట్టం నుంచి తప్పించుకోవడానికి ఫోన్‌ను పలుమార్లు ఫార్మాట్ చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు, నిందితుడి కంటే వంద రెట్లు పవర్‌ఫుల్ టెక్నాలజీతో ఉచ్చు బిగించేందుకు సిద్ధమయ్యారు. ఐఫోన్ సెక్యూరిటీ ఫీచర్లు కఠినంగా ఉన్నప్పటికీ, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఫోరా) నిపుణుల వద్ద ఉన్న 'సెలెబ్రైట్' వంటి అంతర్జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ల ద్వారా డిలీట్ అయిన చాటింగ్, వీడియోలు, ఫొటోలను రికవరీ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఐఫోన్ అంతర్గత మెమొరీని పూర్తిగా ఫ్యాక్టరీ రీసెట్ చేసినా, ఐక్లౌడ్ బ్యాకప్ సర్వర్ల నుండి డేటాను సేకరించేందుకు, అవసరమైతే కోర్టు ద్వారా యాపిల్ సంస్థను సంప్రదించేందుకు సైతం సిద్ధమవుతున్నారు. వీటితో పాటు, నిందితుడు ఫోన్ స్విచ్ఛాఫ్ కావడానికి ముందు ఎక్కడ ఉన్నాడు, ఎవరితో మాట్లాడాడు, ఆశ్రయం కల్పించిన తెరవెనుక సూత్రధారులు ఎవరు అనే వివరాల కోసం సెల్ టవర్ మ్యాపింగ్, కాల్ డేటా రికార్డులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ సాంకేతిక ప్రక్రియల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, కేసును పటిష్టంగా కోర్టు ముందు నిలబెట్టేందుకు పోలీసులు 'ప్లాన్ బీ'ని కూడా సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా బాధితురాలి ఫోన్‌ను మరో కీలక సాక్ష్యంగా మార్చనున్నారు. నిందితుడు బాధితురాలికి పంపిన బెదిరింపు సందేశాలు, ఫొటోలు, వీడియోలను 'రిసీవ్డ్ డేటా' రూపంలో సేకరించి, వాటిని ధ్రువీకరించి కోర్టు ముందు ఉంచనున్నారు. పోక్సో కేసులో సాక్ష్యాల తారుమారుకు ప్రయత్నించడం నేర తీవ్రతను మరింత పెంచుతుందని చట్టపరమైన నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సరస్వతీ పుష్కరాలు,నేడు తొలి స్నానం కాళేశ్వరంలో ఈ సారి ప్రత్యేకంగా!

ఉదయం 5.43 నిమిషాల కు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ తొలి స్నానం ఆచరించిన అనంతరం అంత్య పుష్కరాలు ఆరంభమవుతాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిరోజు పుష్కర స్నానం ఆచరిస్తారు. 12 రోజుల పాటు జరిగే అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జూన్ 1వ తేదీతో పుష్కరాలు ముగియనున్నాయి. సరస్వతీ నది అంత్య పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో గురువారం ప్రారంభమై వచ్చే నెల ఒకటిన ముగియనున్నాయి. 2025 మేలో జరిగిన తొలి సరస్వతి పుష్కరాలకు 35 లక్షల మంది భక్తులు రాగా ఇప్పుడు 40 లక్షల మంది హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి గురువారం పుష్కరాలను ప్రారంభించగా సీఎం, గవర్నర్ పవిత్ర స్నానం ఆచరిస్తారని అధికారులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 3,360 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేస్తూ పురుషులకు 50 అదనపు చార్జీ నిర్ణయించారు. కాళేశ్వరంలో 4.38 ఎకరాల్లో తాత్కాలిక బస్ స్టేషన్, 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో 10 వైద్యశిబిరాలు,10 పడకల తో రెండు మెడికల్ క్యాంపులు, 30 మంది డాక్టర్లు 420 మంది వైద్యసిబ్బందిని కేటాయించారు. జూన్ 1 వరకు కొనసాగనున్న పుష్కరాలు సరస్వతీ నది అంత్య పుష్కర మహోత్సవాలకు కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రం సిద్ధమవుతున్నది. రూ. 23 కోట్లతో వివిధ పనులు ప్రారంభించింది. ఆది ముక్తీశ్వరస్వామి ఆలయ క్రాస్ రోడ్డు నుంచి సరస్వతీ ఘాట్‌వరకు బీటీ రోడ్డు, మ్యూజియం, కన్నెపల్లి నుంచి మెయిన్ ఘాట్ వరకు పాత నక్ష రోడ్డు, నాగదేవత ఆలయం, వీఐపీ ఘాట్ నుంచి మెయిన్ ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు, జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద బాహుబలి సెట్, ఫ్లాట్‌ఫాం, విద్యుత్, ఆలయ ప్రాకారం, మరుగుదొడ్లు, ప్రసాద కౌంటర్ పనులు కొనసాగుతున్నాయి. గోదావరి నదిలో టెంట్ సిటీ (40 రూములు) ఏర్పాటు చేస్తున్నారు. పుష్కరాలకు రోజుకో పీఠాధిపతి హాజరుకానుండగా 21న మహాగణపతి పూజతో ప్రారంభమై జూన్ ఒకటిన మహాపూర్ణాహుతితో అంత్య పుష్కరాలు ముగియనున్నాయి. 12 రోజుల పాటు జరిగే అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జూన్ 1వ తేదీతో పుష్కరాలు ముగియనున్నాయి. సరస్వతీ నది అంత్య పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో గురువారం ప్రారంభమై వచ్చే నెల ఒకటిన ముగియనున్నాయి. 2025 మేలో జరిగిన తొలి సరస్వతి పుష్కరాలకు 35 లక్షల మంది భక్తులు రాగా ఇప్పుడు 40 లక్షల మంది హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి గురువారం పుష్కరాలను ప్రారంభించక సీఎం, గవర్నర్ పవిత్ర స్నానం ఆచరిస్తారని అధికారులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 3,360 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేస్తూ పురుషులకు 50 అదనపు చార్జీ నిర్ణయించారు. కాళేశ్వరంలో 4.38 ఎకరాల్లో తాత్కాలిక బస్ స్టేషన్, 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో 10 వైద్యశిబిరాలు,10 పడకల తో రెండు మెడికల్ క్యాంపులు, 30 మంది డాక్టర్లు 420 మంది వైద్యసిబ్బందిని కేటాయించారు.

**జూన్ 1 వరకు కొనసాగనున్న పుష్కరాలు**

సరస్వతీ నది అంత్య పుష్కర మహోత్సవాలకు కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రం సిద్ధమవుతున్నది. రూ. 23 కోట్లతో వివిధ పనులు ప్రారంభించింది. ఆది ముక్తీశ్వరస్వామి ఆలయ క్రాస్ రోడ్డు నుంచి సరస్వతీ ఘాట్‌వరకు బీటీ రోడ్డు, మ్యూజియం, కన్నెపల్లి నుంచి మెయిన్ ఘాట్ వరకు పాత నక్ష రోడ్డు, నాగదేవత ఆలయం, వీఐపీ ఘాట్ నుంచి మెయిన్ ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు, జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద బాహుబలి సెట్, ఫ్లాట్‌ఫాం, విద్యుత్, ఆలయ ప్రాకారం, మరుగుదొడ్లు, ప్రసాద కౌంటర్ పనులు కొనసాగుతున్నాయి. గోదావరి నదిలో టెంట్ సిటీ (40 రూములు) ఏర్పాటు చేస్తున్నారు. పుష్కరాలకు రోజుకో పీఠాధిపతి హాజరుకానుండగా 21న మహాగణపతి పూజతో ప్రారంభమై జూన్ ఒకటిన మహాపూర్ణాహుతితో అంత్య పుష్కరాలు ముగియనున్నాయి.

# జనగణనలో కులగణన చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ హర్షం

కులగణన చేయాలని కాంగ్రెస్ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోందన్నారు. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. సామాజిక న్యాయ సాధనకు కులగణన కీలకమన్నారు. వెనుకబడిన వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే సమగ్ర కులగణన తప్పనిసరి అని స్పష్టం చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో చేపట్టిన కుల సర్వే విజయవంతమైందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

**సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకం:** వీహెచ్ జనగణనలో కులగణన చేయాలన్న సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు చరిత్రాత్మకమైనదన్నారు. న్యాయవ్యవస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. 60 కోట్ల ప్రజలకు న్యాయం చేసిన జస్టిస్ సూర్యకాంత్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. కులగణన చేయాలని రాహుల్ గాంధీ ఆలోచన చేశారని.. రేవంత్ ప్రభుత్వం కులగణన చేసిందని తెలిపారు. బీసీలు ఎదగడం మోదీ ప్రభుత్వానికి ఇష్టం ఉండదని వీహెచ్ విమర్శించారు.

# ఆవులను అక్రమ రవాణా చేసే వారిని శిక్షించాలి

-బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 20

హిందువుల ఆరాధ్య దైవమైన గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గో రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర జగద్గిరిగుట్ట పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆవుల అక్రమ చేసేవారిని శిక్షించాలి అన్నారు. శనివారం మే 16 రాత్రి గోవులతో వెళు న్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా చట్టం ఒకే విధంగా ఉండాలని అన్నారు .గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని అన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని హిందువుల తరుపున ప్రశ్నిస్తున్నాఅన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.



హిందువుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత గల రాష్ట్ర ప్రభుత్వం ఒకే వర్గానికి కొమ్ముకాస్తూ వారి ఆగడాలను సమర్థించడం సరైనది కాదన్నారు.

# సమతుల్య ఎరువుల వినియోగంతో భూ సారాన్ని కాపాడుకోవాలి

-ఎమ్మిగనూరు ఎడిఎ మహమ్మద్ ఖాద్రి

మంత్రాలయం. మే (20)తెహెల్కా న్యూస్:

రైతులు సమతుల్య ఎరువుల వినియోగంతో భూ సారాన్ని కాపాడుకున్నపుడే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని వ్యవసాయ శాఖ ఎడిఎ మహమ్మద్ ఖాద్రి సూచించారు. బుధవారం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అధ్యక్షతన మండల ఇన్ పుట్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్-2026 సీజన్కు సంబంధించిన విత్తనాలు మరియు ఎరువుల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, చెప్పారు. బిల్ బుక్స్, ఈ-పాస్ విక్రయాల నమోదులను సరిగా ఉండేలా చూడాలన్నారు. డీబీటీ నమోదు చేసిన వివరాలు జారీ చేసిన బిల్లులకు పూర్తిగా వాటికి అనుగుణంగా



ఉండాలని పానిక్ సేల్స్ చేయరాదని, అనధికారిక అంతర్రాష్ట్ర ఎరువుల రవాణా నిషేధమన్నారు. సబ్సిడీ ఎరువులను పారిశ్రామిక అవసరాలకు మళ్లించరాదని, ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఇన్పుట్లను పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని అధిక మోతాదులో యూరియా వినియోగించకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని కోరారు. అవసరానికి మించి యూరియా వినియోగించడం వల్ల చీడపీడలు మరియు వ్యాధులు పెరిగి రైతుల సాగు ఖర్చులు అధికమయ్యే అవకాశం ఉందనే విషయం రైతులకు వివరించాలన్నారు. భారతి మాత బచావో"లో భాగంగా నేల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని కాపాడడంతో పాటు పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీలర్ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో రూ. 92 లక్షలతో చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

జనగామ, మే 20 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి

జనగామ నియోజకవర్గ పరిధిలో పట్టణ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్ అమృత స్కీమ్ లేక్ రీ-జనరేషన్ (చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం రూ. 92 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మరియు స్థానిక ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చెరువుల సంరక్షణ, పునరుద్ధరణ అనేది కేవలం అభివృద్ధి పనులు మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు శుభ్రమైన పర్యావరణాన్ని



అందించే బాధ్యతగా భావించాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న నీటి సమస్యలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో చెరువుల పునరుజ్జీవనం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ మాట్లాడుతూ జనగామ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ పనులు మరింత విజయవంతం అవుతాయని అన్నారు. చెరువు సుందరీకరణ ద్వారా స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. జనగామ కలెక్టర్ తో పలు అభివృద్ధి అంశాలపై చర్చించి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం సహా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జనగామ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ మరియు డీసీసీ అధ్యక్షురాలు ఆహ్వానం పలికి పార్టీలోకి స్వాగతం తెలిపారు ఈ టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచె రాములు, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,నాగపురి కిరణ్, RTA మెంబర్ అభి గౌడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వేద పాఠశా ల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సం దర్భంగా అధికారులంతా అప్రమ త్తంగా ఉండాలి

-కలెక్టర్ అమరాగ్ జయంతి.

యాదాద్రి భువనగిరి.తేహెల్కా న్యూస్:

ఈ నెల 23వ తేదీన గౌరవ తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏను ముల రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రంలో టెంపుల్ సిటీ వద్ద వేద పాఠశాల శంకుస్థాపనకు విచ్చేస్తున్న సంద ర్భంగా అధికారులంతా అప్రమత్తం గా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీ గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్య టన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,అదనపు ఎస్పి లక్ష్మీనారాయ ణ, జిల్లా స్థాయి అధికారులతో కలి సి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. పోలీస్,



రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ, ఇఇ అర్ అండ్ బి ఎస్సీ ఇరిగేషన్, ట్రాన్స్ పోర్ట్,ఎల క్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈఈపం చాయతీ రాజ్, వైద్య శాఖ, ట్రాన్స్ కో, హార్టికల్చర్ డిపిఆర్ఓ, సివిల్ సప్లై, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పా ట్ల పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ... వివిధ శాఖల అధికారులు సంపూ ర్ణ సమన్వయంతో ఏర్పాట్లను ప కడ్బందీగా పనులుపూర్తి చేయాల న్నారు. వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని టెంపుల్ ఈఈ కోరారు టెంపుల్ సిటీ వద్ద హెలిప్యాడ్ అ న్ని ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను,భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును, భారీ కేడింగ్ పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్ని మాపక పరికరాలను, సేవలను అం దుబాటులో ఉంచాలని అగ్నిమా పక శాఖను, అవసరమైన వైద్య ఏ ర్పాట్లుచేయాలని ఆరో

# గౌతమ్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో మెడికల్ క్యాంపు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 20

కూకట్ పల్లి కేపీహెచ్ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో గౌతమ్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఉదయ్ గౌతమ్ ఆధ్వర్యంలో. మెడికల్ క్యాంపు కు ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి హాజరైనారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ క్యాంపు తో పాటు ఉచిత మందులు ఇవ్వడం కూడా ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు క్యాంపుకు దాదాపు 1000 మంది వరకు ఉచితంగా టెస్టులు నిర్వహించుకున్నారు. ఎంత భారీ ఎత్తున క్యాంపు పెట్టి ప్రజలకు మేలు చేసినటువంటి డాక్టర్ ఉదయ్ గౌతమ్ ని మదర్ తెరిసా తో పోల్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏంజెల్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (జి.జే.అర్), తమ్మినేని ప్రవీణ్ కుమార్, పనీంద్ర కుమార్, పొడుగు అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్, దుర్గాప్రసాద్, వనజ, దేవి, జల్లు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ శంకుస్థాపన స్థాపన కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్.



యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

25వ వార్డ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనే జ్ 130మీటర్లు డాక్టర్ కూరపాటి దేవేందర్ ఇంటి ముందు.శంకుస్థా పన స్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి మున్సిపల్ కమిషనర్ DE, AE వార్డ్ కౌన్సిలర్ బెండే స్వ రూప లాల్ రాజ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పె ద్దలుభువనగిరి వెంకటరమణ,బెం డ శ్రీకాంత్,నాకోటి రాము,కమ్మ రమేష్,సాల్వేరు ఉపేందర్,కాళ్య నాగరాజు,దాత్రక్ రాజేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో నీటి వసతి కొరకు బోరు వేయించిన స్థానిక కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్.



యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్.

శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మున్సిప ల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ సహకారంతో 12 వ వార్డులో నీటి వసతి కొరకు బోరు వేయించినా స్థానిక కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 30వ వార్డు పగడీ నగర్ లో నూత న హై-మాస్ట్ పోల్స్ మరియు లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.చంద్రపాల్ రెడ్డికి విన తిపత్రం సమర్పించిన కౌన్సిలర్ వీఎ.లయిక్ అహ్మద్.

యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

30వ వార్డ్ పహడినగర్ లో నూత న హైమాస్ట పోల్స్ మరియు లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి కౌన్సిలర్ వీఎ.లయిక్ అహ్మద్ వినతి పత్రం సమర్పించ డం జరిగింది. వార్డులో హై-మాస్ట్ పోల్స్ ఇప్పటి వరకు లేవని కావు న హై-మాస్ట్ పోల్స్ ఏర్పాటు చేసి దానికి లైట్లు బిగించాలని కోరడం జరిగింది.శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును అంచలంచలుగా అభివృ ద్ధి చేస్తానని కౌన్సిలర్ తెలపడం జరిగింది. వార్డులో ఉన్న సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వెంట వెంటనే పరిష్కరిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల పక్షా న శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలి పారు.అతి త్వరలో నూతన బోర్లు వేయించి మంచి నీటి సమస్య పరి ష్కారించడం జరుగుతుందని వా రు తెలిపారు.



## బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి,ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,పుట్టినరోజు వేడుకలు.

ఎల్.బి.నగర్,మే 20,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్.బి.నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పిసిసి మాజీ కార్యదర్శి, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదలపెన్నిధి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఎల్.బి.నగర్ యువనాయకులు ముద్దగౌని మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ డివిజన్ గౌతమి నగర్ కాలనీలోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో శాంతినికేతన్ ఫౌండేషన్ నిర్వాహకులు బాలేశ్వర్,శాండీ, సోను యాదవ్, ఆశీష్ చౌదరి, సన్నీ, అంజి, వంశీ, గౌతమ్, సాయి తదితరులున్నారు.



## గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.



యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:

ఈరోజు మధ్యాహ్న సమయంలో విశ్వసనీయ సమాచారం వరకు భువనగిరి పట్టణంలోని టీచర్స్ కాలనీ అండర్ పాస్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నా రని తెలియరాగా,భువనగిరి పట్ట ణ పోలీసులు అక్కడికి వెళ్లి తని ఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తు ల వద్ద 200 గ్రాములు గంజాయి దొరికింది. ఇట్టి వ్యక్తులను విచారించగా వారి పేర్లు జస్వంత్ కుమార్,18 ఎతీం, భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం మరియు డబ్ల్యు కుమార్,20 ఎతీం, భాగల్పూర్ జిల్లా బీహార్ రాష్ట్రం కు చెందిన వారిగా తెలుస్తుంది. వీరి వద్ద నుండి ప్యాకింగ్ కోసం ఉపయోగించే కవర్లు మరియు రెండు సెల్ ఫోన్లు,200 గ్రాముల గంజాయి సీజ్ చేయడం జరిగింది. ఈ వ్యక్తులను రిమాండ్కు తరలిం చడం జరుగుతుంది.

## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం అన్న పెద్ద తండా వై గ్రామ సర్పంచ్ తేజ వతు నరసింహ

(జనగామ మే 20 తేహల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)



జనగామ జిల్లా జనగామ మండలం పెద్ద తండ వై గ్రామ సర్పంచ్ తేజ వతు నరసింహ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మమ్ములను నమ్మి గ్రామ ప్రజలు ఏకగ్రీవం చేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుపరిచాము గ్రామంలో మన సొంత డబ్బుతో గ్రామ పంచాయతీ ఆఫీసు కట్టించడము జరుగుతుంది అంతేకాకుండా మహిళా సంఘం భవనము ఖండించడం జరుగుతుంది అని అన్నారు అలాగే గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం అలాగే గ్రామంలో సాగునీరు తాగునీరు సమస్య లేకుండా చూసుకుంటూ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మాదేమని తెలిపారు.

## కాకరవాయిలో సమగ్ర భూ సర్వేలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



తేహెల్క న్యూస్:



తిరుమలాయపాలెం మండలం లోని కాకరవాయి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వేలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వేలను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సర్వేయర్లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి భూమి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమం ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు భూమి హక్కుల పరిరక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు.సర్వే సందర్భంగా భూమి హద్దులు, రికార్డుల నమోదు, మ్యాపింగ్ విధానాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి రాజేందర్ తహసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్ లక్ష్మణ్ ఎంపీవో ప్రభాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మా నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

వర్షాకాలం రాకముందే బాక్స్ డ్రైన్స్ నిర్మాణపనులను వేగవంతంగా పూర్తి చేయాలి, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు.

ఎల్.బి.నగర్,మే 20,తేహల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ కాలనీ వద్ద గతంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నిధులతో మంజూరైన బాక్స్ డ్రైన్స్ పనులు వివిధ కారణాల వల్ల ఆలస్యమయ్యాయి. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల కాలనీవాసులు కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసి, మిగిలిపోయిన బాక్స్ డ్రైన్స్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. దానిలో భాగంగా ఈరోజు పద్మా నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాబోయే వర్షాకాలానికి ముందుగానే బాక్స్ డ్రైన్స్ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే పలుచోట్ల మ్యాన్ హోల్స్ ధ్వంసమైన నేపథ్యంలో కొత్త మ్యాన్ హోల్స్ నిర్మాణ పనులను కూడా చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణంలో ఉన్న ట్రంక్ లైన్ పద్మా నగర్ కాలనీ, పద్మా ఎంక్లేవ్, ఉదయ నగర్ కాలనీతో పాటు గూండా ఎం.ఆర్.ఆర్. కాలనీ ప్రాంతాల ట్రంక్ లైన్‌కు అనుసంధానమవుతుందని తెలిపారు.ఈ ట్రంక్ లైన్ నిర్మాణం సకాలంలో పూర్తైతే స్థానిక ప్రజలకు వర్షపు నీరు, మురుగునీటి సమస్యల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో భారస యువ నాయకులు గండికోట శ్రీనాథ్,కృష్ణమాచారి,చీర శ్రీనివాస్ మరియు చుట్టుపక్కల కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు జయవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బద్రీనాథ్, శ్రవణ్ కుమార్ రెడ్డి, నాగేష్, అమరేందర్ సాగర్, నర్సింహా, విజయ్, దాసు, ఆనంద్, సత్యనారాయణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ ద్వారా ప్రజా సమ స్యల పరిష్కారానికి కృషి

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:





పట్టణంలోని 23వ వార్డుల్లో ము న్సిపల్ కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి స్థానిక 23 వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ కాలనీ వా సులతో కలిసి మార్నింగ్ వాక్ ని ర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వ సతుల పరిస్థితిని మున్సిపల్ కమి షనర్ స్వయంగా పరిశీలిస్తూ ఉద యం 6 గంటల నుంచే వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడి గి తెలుసుకున్నారు.డ్రైనేజీలు,సీ సీ రోడ్లు,పారిశుధ్యం,తాగునీటి వంటి సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరి ష్కార చర్యలు చేపట్టాలని అధికా రులను కోరారు. ముఖ్యంగా ముందుగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి,అనం తరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టా లని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు నిత్యం మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించి కౌన్సిలర్ ప్రజా సమస్యలను మున్సిపల్ కమిషనర్ కీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలు సుకుని పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని,అభివృ ద్ధి చేయాలనే లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం ద్వారా వార్డులో ని ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగై నసౌకర్యాలు కల్పించేందుకు చర్య లు తీసుకుంటున్నామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పె క్టర్లు జాఫర్ అలీ,రజిత,ఇంచార్జీ జవాన్ బి.శ్రీధర్,రిటైర్డ్ ఎమ్ఈఓ బండారు రవి వర్ధన్,బర్రె క్రాంతి త దితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఈతవనం...

-సంఘటన స్థలాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

తేహెల్క న్యూస్:





కోరుట్ల మండలం సంగెం కల్లూరు గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఈత చెట్లు దగ్ధమయ్యాయి ఇట్టి ఈత వనాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం స్థానిక నాయకులు ముంజ రాజా గౌడ్ గౌడ సంఘ నేతలతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల ఈత వనం దగ్ధమవడం చాలా బాధాకరమైన విషయమని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల నాయకులు గౌడ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'



-జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

-అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తెహల్కా, కొమరం భీమ్ ఆసిఫాబాద్:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార -- పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొరారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమావేశం

-బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగుకు కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం
-కోల్ ఇండియా తరహాలో గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై పనిచేసేందుకు సింగరేణి ఆసక్తి
-కొయ్యగూడెం బ్లాక్--III కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్--II మైనింగ్ లీజ్ అంశాలపై చర్చలి

తెహల్కా, హైదరాబాద్:





తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్--×× మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కోరారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్--××× తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్--×××ను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్--×× అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్--×× అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్--××కు ఎంఎండీఆర్ చట్టం, 1957లోని సెక్షన్--5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్--××× కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్--×× మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,58,350 | 10gms |
| 22 kt | ₹ | 1,45,150 | 10gms |
| SILVER | ₹ | 2,85,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

## ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయి





కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను ఏకాకిని చేసే ఏకైక ఎజెండాతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా ప్రజాబలం దండిగా ఉన్న బీఆర్ఎస్ ను ఆ రెండు పార్టీలు ఏమి చేయలేవన్నారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి, తక్కళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన బుధవారం సమన్వయకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని,ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల దృష్టి కేవలం సంపాదనపైనే తప్ప ప్రజలకు మంచి చేయాలని ఏమాత్రం కూడా లేదన్నారు.బీఆర్ఎస్ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి,ప్రజా సంక్షేమం గురించి చెప్పుకునేందుకు చాలా అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ సర్కారులో అంతా శూన్యమేనని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.చట్టసభల్లోమహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కేసీఆర్ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని వివరించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చి అమలు చేయకుండా ఘోరంగా మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు.ఈ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించడం లేదని,యువతకు ఉద్యోగాలు లేవని,రైతులు పండించిన పంట కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల నాటికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయని,యువతకు,మహిళలకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తమిళనాడులో యువత సంపూర్ణ మద్దతునివ్వడంతో విజయ్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు.బీఆర్ఎస్ కూడా యువతను,మహిళలను మరింత ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఇంకా రెండున్నరేళ్ల కాంగ్రెస్ దరిద్రాన్ని అనుభవించక తప్పదని, "రేవంత్ పోవాలి-కేసీఆర్ రావాలి" అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎన్నికల్లో కేసీఆర్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మనమందరం మరింత క్రమశిక్షణతో,ఐకమత్యంతో ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రుల గూబ గుయ్యి మనేలా 10కి 10 సీట్లను బీఆర్ఎస్ గెల్చుకునేలా కష్టపడుదామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ,ఖమర్, పగడాల నాగరాజు, మంజుల,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సరస్వతీ అంత్య పుష్కరాల ప్రారంభం

-కంచి స్వామీ విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానంలి

తెహల్కా, హైదరాబాద్ :





కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పుష్కర స్నానాలు మే 21 వ తేదీ నుండి 12 రోజుల పాటు (జూన్ 1 వరకు) జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టీ. రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది.

కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శు క్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

### రూ. 1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవం లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు.

పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు.

### 300 మంది వైద్యాధికారులతో మెడికల్ క్యాంపుల ఏర్పాటు

కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 300 మంది వైద్యాధికారులు, పారా మెడికల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో అంబులెన్సులు నియమించారు. మహాదేవ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు.

### 245 ఎకరాల్లో 1.70 లక్షల వాహనాల పార్కింగ్ కై ప్రత్యేక ఏర్పాట్లు

ఈసారి సరస్వతీ అంత్య పుష్కారాలకు లక్షా 70 వేల వాహనాలు వస్తాయని అంచనా వేసి వీటికి గాను 245 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ఏరియాలతో పాటు ఘాట్స్, టెంపుల్ తదితర ప్రాంతాలలో 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వెళ్లే మార్గంలో ప్రత్యేకంగా ఎల్.ఈ.డీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ 12 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకుగాను 300 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. పుష్కార ఘాట్లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

### 100 మంది గజ ఈతగాళ్ల నియామకం

పుష్కర స్నానాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సుమారు 100 మంది గజ ఈతగాళ్లను నియమించారు. వీటితోపాటు సెఫ్టీ బోట్స్, లైఫ్ రింగ్స్, ఎస్.డి.ఆర్.ఎఫ్ టీంలను నియమించారు. పుష్కర కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు మీడియా సెంటర్ ను కూడా ఏర్పాటు చేశారు.

## ముఖచిత్ర ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పట్టణ మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అస్మా నజీముద్దీన్

తెహల్కా, హైదరాబాద్:

కోరుట్ల పట్టణం 15 వ వార్డు లో బుధవారం రోజున పెన్షన్ లబ్ధిదారుల కోసం ముఖచిత్ర ధ్రువీకరణ కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అస్మా నజీముద్దీన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో గల ప్రతి ఒక్క పెన్షన్ లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని ఒక ధ్రువీకరణ ను చేసుకొని తమతమ పింఛను ప్రతినెల అందుకోగలరని తెలిపారు ఎండల తీవ్రత అధికంగా ఉండడం చేత మున్సిపల్ కార్యానికి వెళ్లడానికి దూరం ఉండడం చేత వార్డుల ప్రజలని దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం స్థానికంగా 15 వార్డులోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 16 నుంచి జూన్ 15 వరకు నెలరోజుల పాటు ముఖచిత్ర ధ్రువీకరణ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 3 నుండి 6 గంటల వరకు కలదు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు పట్టణ కాంగ్రెస్ ఇంచార్జ్ నజీముద్దీన్ నజ్జు, వాడు ఆఫీసర్, ఆర్ పి పింఛన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐకేపీ వివోఏల ఆవేదన... వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమ్మెబాట...

– మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం





తేహెల్కా న్యూస్:

20 ఏళ్లుగా గ్రామీణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఐకేపీ వివోఏలు ఇప్పుడు తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది గ్రామ దీపికల సమైక్య అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా అన్నారు. మే 19 న మంగళవారం నాడు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివో ఏల జేఏసీ ఆధ్వర్యంలో రెండు టేబుల్ సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వివో ఏ లు సభ్యులు అందరూ ఏకమై 22వ తారీఖు నాడు జరపతలపెట్టిన సమ్మె పై సుదీర్ఘ చర్చలు జరిపి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు .ప్రభుత్వం మాపై చిన్న చూపు చూస్తుందని మా సమస్యల పరిష్కార కోసం ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందన లేదు అందుకే సమ్మ మార్గం ఎంచుకోవాల్సి వచ్చిందని, ప్రస్తుతం ప్రారంభమైన సమ్మెతో గ్రామీణ స్థాయిలో ఐకేపీ కార్యకాలం నిలిచిపోయే పరిస్థితి నెలకొంది అని, అయితే తమ పోరాటం న్యాయమైనదే అని విభయాలు స్పష్టం చేస్తున్నారు మా సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు స్పష్టంగా చెబుతున్నారు.గ్రామాల్లో మహిళా సంఘాల ఐలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ఎన్నో బాధ్యతలు నిర్వర్తించినా, తమ సేవలకు సరైన గుర్తింపు దక్కలేదని వివోఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా మహిళల శ్రమను గౌరవించాల్సిన ప్రభుత్వాలు వారిపై పని ఒత్తిడి పెంచుతూ కనీస భద్రత కల్పించకపోవడంపై విమర్శలు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న బీవో నిర్లక్ష్యం చేయడం సరైనదా అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.'గ్రామ అభివృద్ధికి మేమే వెన్నెముక... కానీ మా కష్టానికి విలువ ఎక్కడ?" అంటూ మహిళా కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ కుటుంబాలను పోషించడం కష్టమైందని వారు చెబుతున్నారు.

**వెట్టిచాకిరిలా మారిన ఉద్యోగం...**

రోజంతా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, కనీస హక్కులు కూడా లభించకపోవడం బాధాకరమని వివోఏలు పేర్కొంటున్నారు. పని మాత్రం పెరుగుతూనే ఉందిగానీ, వేతనాలు మరియు సౌకర్యాలు మాత్రం అదే స్థాయిలో ఉండిపోయాయని విమర్శిస్తున్నారు.మమ్మల్ని వీడని ప్రభుత్వం... రోడ్డు ఎక్కిన మహిళా కార్మికులు... సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే సమ్మెబాట పట్టామని మహిళలు తెలిపారు. మండల కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తూ తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తున్నారు. "సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు" అని వివోఏల జేఏసీ స్పష్టం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.గ్రామీణ మహిళల సాధికారత కోసం పనిచేసిన మహిళలే ఈరోజు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. "గ్రామీణ అభివృద్ధి వెనక ఉన్న మహిళల బాధ ఎవరికి కనిపించదా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. ఈ కార్యక్రమం లో ఐకెపి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల గౌరవాధ్యక్షురాలు పోలూరి విజయలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ మేకల కృష్ణవేణి ఉపేంద్ర గుంతెటి విజయ్ కుమారి గుగ్గిళ్ళ విజయ కామినేని కరుణ బొడ్డు కుసుమ గద్దె కొప్పుల ఉష నాగమణి తాళ్లపల్లి నరేష్ మహంకాళి ప్రసాద్

# వైరాఏసిపి సాదుల సారంగపాణి పర్యవేక్షణలో







–మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మధు రూరల్ ఎస్సై బి. లక్ష్మీ భార్గవి మరియు సిబ్బంది సమర్ధవంతంగా దర్యాప్తు కేసును ఛేదించారు

తేహెల్కా న్యూస్:

మధిర ; రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో 15/05/2026 మహిళా హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు 16/05/2026 ఉదయం 04 ; 00 గం//గోపిశెట్టి సాయిరాం తన గోపిశెట్టి కల్పన (28) నివాసం మేడూరు గ్రామం గంపలగూడెం మండలం ఎన్టీఆర్ జిల్లా కనిపించటం లేదని కల్పన ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు ఉద్యోగం చేస్తూ ప్రతిరోజు మేడూరు నుండి మధిర కు విధులకు వెళ్ళేది 15/05/2026 ఉదయం విధులకు వెళుతున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆరోజు కార్యానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అదే రోజు యర్లగడ్డ గడ్డ చెన్నారావు అనే వ్యక్తి మీ అక్క నా దగ్గర ఉంది మాట్లాడుకోవాలి అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదు దారు అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా కృష్ణాపురం గ్రామం శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన లభ్యమైంది తెలిపారు ఆమె మెడ మరియు నోటి చుట్టూ చున్ని బిగించి హత్య చేసినట్లు గుర్తించారు పోలీసులు స్టేషన్ ఫిర్యాదు చేసినారు ఫిర్యాదు ఆధారంగా రూరల్ పిఎస్ నందు క్రైమ్ నెంబర్ 58/2026 ఐ/ం 103(1) దీటీూ కింద కేసు దర్యాప్తు ప్రారంభించారు దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా నిందితుడు యర్లగడ్డ అంకుశ రావు ఏ చెన్నారావు (30) కనుమురు గ్రామం గంపలగూడెం మండలం ఎన్టీఆర్ జిల్లా వాసి మృతి ర్యాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైంది వ్యక్తిగత సంబంధాలు విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్టు విచారణలో తేలింది కేసు నమోదు అనంతరం నిందితుల కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడిని అదుపులో తీసుకోవడం జరిగింది 15/05/2026 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని వృతురాలు హెచ్చరించడంతో కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో మెడ బిగించి హత్య చేసిన కి విచారణలో ఒప్పుకున్నాడు 20/05/2026 తేదీ న అంబారుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకొని అతని వద్ద నుండి మొబైల్ ఫోను సాధించేసుకొని అరెస్ట్ చేశారు అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరపరిచి ఉన్నారు ప్రజలకు పోలీసు వారి సూచనలు వ్యక్తిగత సంబంధాలు పేరుతో మోసపోయే పరిస్థితిలో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పరిచయాలు వ్యక్తిగత సంబంధాలు విషయంలో జాగ్రత్త వహించాలి బెదిరింపులు వేధింపులు లేదా అనుమానస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా 100 కాల్ కన్ ఫోన్ చేయగలరు ఏకాంత ప్రాంతాలకు వెళ్ళినప్పుడు వెళ్లడం వ్యక్తిగత విషయాలు నివారించాలి మహిళల భద్రతకు ప్రార్థన చేత ఇస్తూ సమస్యలు తలెత్తినప్పుడు చట్టపరమైన సహాయం తీసుకోవాలని పోలీసులు సూచించారు

# ఆన్లైన్లో ఫార్మసీ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా మెడికల్ షాపులు బంద్ విజయవంతం

–పాలేరు డివిజన్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ యూనిట్ యూనియన్ అధ్యక్షులు గుర్రం అనిల్

తేహెల్కా న్యూస్:

భారతదేశం లో కరోనా సమయం లో భారత ప్రభుత్వం ఆన్లైన్లో మందుల విక్రయాలను ప్రోత్సహిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసర్మించుకోవాలని కోరుతూ ఆన్లైన్లో ఫార్మసీ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా అల్ ఇండియా ఆర్గనైజషన్ అఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ దేశ వ్యాప్తంగా ఇచ్చిన బందు పిలుపు మేరకు తిరుమలాయపాలెం మండలం పరిధిలోని మెడికల్ షాపులన్నీ సంపూర్ణంగా బందులో పాల్గొని బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ యూనిటీ యూనియన్ అధ్యక్షులు గుర్రం అనిల్ మాట్లాడుతూ కరోనా సమయంలో భారత ప్రభుత్వం ఆన్లైన్ ఫార్మసీ మందుల అమ్మకాలను ప్రోత్సహిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసర్మించుకోవాలని ఆయన కోరారు. ఆన్లైన్ ఫార్మసీ మందుల అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ప్రజలు అవగాహన లేకుండా వైద్యుల సలహాలు లేకుండానే ఆన్లైన్లో మందులు ఆర్డర్ చేస్తున్నారని దీనివల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని ఆన్లైన్లో ఫార్మసీ మందులు విక్రయాలను వెంటనే నిలిపివేస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. ఆన్లైన్ ఫార్మసీ మందుల విక్రయాల ద్వారా మెడికల్ షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫార్మసీ మందుల ఆన్లైన్ విక్రయాలను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లోహిత మెడికల్ గుర్రం అనిల్ శ్రీ లక్ష్మీ మెడికల్ గోకినపల్లి నవీన్‌ళి బోస్‌రి శ్రీ వెంకటేశ్వర మెడికల్ వెంకటేశ్వర్లు భాస్కర్ కుమార్ లక్ష్మణ్ నాగరాజు రామారావు శ్రీను మధు మోర ఉపేందర్ రెడ్డి రుక్మాచారి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల కోసం జీవితాన్ని అంకితం ఇచ్చిన త్యాగశీలి సుందరయ్య స్పూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం

–సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

తేహెల్కా న్యూస్:

ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు మంగళవారం తిరుమలయపాలెం మండల కేంద్రం లో గజ్జల వెంకటయ్య భ వన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు 41వ వర్ధంతి పిండిప్రోలు బచ్చోడ్ హైదర్ సాయి పేట సుబ్లేడ్ తదితర గ్రామాల్లో వర్ధంతి సభలు నిర్వహించడం జరిగింది ముందుగా సుందరయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడి తమ జీవితాన్ని అంకితం ఇచ్చిన మహనీయుడని పార్లమెంటు లో ప్రజల హక్కుల కోసం మాట్లాడి సైకిల్ పై వెళ్లేవాడని పేదలకు వ్యవసాయ కార్మిక సంఘం ఉండాలని సంఘాన్ని స్థాపించాడని కుల వివక్షత అంతరాలు పోవాలని ఏర్పాటు చేశాడని సుందర రామిరెడ్డి పేరును మార్చి రెడ్డిని తీసేశాడని పిల్లలు ఉంటే స్వార్థం పెరిగిద్దని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకుని ప్రజలే నా పిల్లలని జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన కొనియాడారు భూస్వామి కుటుంబంలో పుట్టిన పేద వర్గాల కోసం పనిచేసిన మహనీయుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమం లో కొలిచలం స్వామి నెరుసుల వెంకటేష్ పప్పుల ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు చల్లా వెంకటేశ్వర్లు సర్పంచ్ కామల్ల సువార్త గుండెపుడి సోమన్న పోలేబోయిన ముత్తయ్య కొమ్ము నాగేశ్వరరావు వెంకన్న మస్తాన్ పప్పుల ఉపేందర్ దొండేటి నిర్మల్ రావు పప్పుల ప్రసాద్ పిట్టల పాపారావు రామనబోయిన రవి పప్పుల చిన్న ఉపేందర్ కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు

# ఆ సంకేతానికి అర్థం లేదు
## -సూర్యవంశీ వెరైటీ సెలబ్రేషన్



వైభవ్ వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నాడు. లక్నోతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ కొట్టిన తర్వాత ఓ సంకేతాన్ని ఇచ్చాడు. అయితే ఆ సంకేతానికి అర్థం ఏమీ లేదని రాజస్థాన్ బ్యాటర్ అన్నాడు. సూర్యవంశీ ఆ మ్యాచ్‌లో 38 బంతుల్లో 93 రన్స్ చేశాడు. ఏళ్ల వైభవ్ సూర్యవంశీ లక్నోతో జరిగిన మ్యాచ్‌లో దుమ్మురేపాడు. కేవలం 38 బంతుల్లో 93 రన్స్ చేశాడు. ఆ రాజస్థాన్ బ్యాటర్ ఇన్నింగ్స్‌లో పది సిక్సర్లు, ఏడు బౌండరీలు ఉన్నాయి. అయితే హాఫ్ సెంచరీ చేసిన తర్వాత వైభవ్ వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నాడు. రెండు చేతి వేళ్లను క్రాస్ చేస్తూ ఓ ఫోజ్ ఇచ్చారు. ఆ సెలబ్రేషన్‌లో వాస్తవానికి సూర్యవంశీ ఎటువంటి సంకేతాన్ని ఇస్తున్నాడో అర్థం కాలేదు. ఇక ఆ భారీ స్కోరు మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత మురళీ కార్తీక్‌తో ఆ సంకేతం గురించి మాట్లాడారు. ఆ సంకేతం వెనుక తాత్పర్యం ఏంటని మురళీ ప్రశ్నించారు. దానికి సూర్యవంశీ స్పందిస్తూ అదేం సంకేతమో తనకు తెలియదని, కానీ ప్రతి మ్యాచ్‌లోనూ కొత్తగా ఏదో ఒకరకంగా సెలబ్రేట్ చేసుకుంటానని, తన సెలబ్రేషన్‌లో ఎటువంటి అర్థం లేదని, గత మ్యాచ్‌లో కూడా భిన్నంగా తాను సెలబ్రేట్ చేసుకున్నట్లు సూర్యవంశీ చెప్పాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆటతీరు క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. 15 ఏళ్ల వయసులోనే వరుసగా మెరుపు ఇన్నింగ్స్ ఆడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై కేవలం 38 బంతుల్లోనే 10 సిక్స్‌లు, 7 ఫోర్లతో ఏకంగా 93 పరుగులు చేసి.. రాజస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే వైభవ్ ఆడుతున్న భారీ షాట్లపై గతంలో ఆసక్తికర వ్యాఖ్యలు వినిపించాయి. అతడి బ్యాట్‌లో ఏఐ చిప్ ఉందంటూ పాక్ క్రికెట్ విశ్లేషకుడు నౌమన్ నియాజ్ సరదాగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఎప్పుడూ కొత్తగా ఏదో ఒకటి చేస్తూనే ఉంటానన్నాడు. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పోరులో రాజస్థాన్ రాయల్స్ సత్తాచాటింది. వైభవ్ వీరబాదుడు బ్యాటింగ్‌తో చెలరేగడంతో సొంతగడ్డపై మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించింది. లీగ్‌లో ఏడో విజయంతో పంజాబ్‌ను వెనక్కునెట్టి నాలుగో స్థానానికి చేరింది. తమ చివరి మ్యాచ్‌లో గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా రాయల్స్ నేరుగా ప్లేఆఫ్స్ చేరుకోనుంది. లక్నో ఇచ్చిన 221 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి అందుకుంది. ధ్రువ్ జురెల్ (38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 53 నాటౌట్), స్టాండిన్ కెప్టెన్ యశస్వి జైస్వాల్ (43) కూడా రాణించారు. తొలుత మిచెల్ మార్ష్ (57 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 96), జోష్ ఇంగ్లిస్ (29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60) మెరుపులతో లక్నో 20 ఓవర్లలో 220/5 స్కోరు చేసింది. వైభవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.


# ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌కు ముందు
## ఫిల్ సాల్ట్ రీఎంట్రీ



ప్లే ఆఫ్స్ సమరం సమీపిస్తోన్న నేపథ్యంలో.. ఆర్సీబీకి ఓ గుడ్ న్యూస్ అందినట్లు తెలుస్తోంది. గాయం కారణంగా గత ఏడు మ్యాచ్‌లకు దూరమైన ఆర్సీబీ స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్.. ప్లే ఆఫ్స్‌కు ముందే జట్టుతో చేరనున్నట్లు సమాచారం. ఐపీఎల్ 2026 కీలక దశకు చేరుకుంది. మరో నాలుగు రోజుల్లో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. కాగా నాలుగో స్థానం కోసం పోటీ నెలకొంది. ప్లే ఆఫ్స్ సమరం సమీపిస్తోన్న నేపథ్యంలో.. ఆర్సీబీకి ఓ గుడ్ న్యూస్ అందినట్లు తెలుస్తోంది. గాయం కారణంగా గత ఏడు మ్యాచ్‌లకు దూరమైన ఆర్సీబీ స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్.. ప్లే ఆఫ్స్‌కు ముందే జట్టుతో చేరనున్నట్లు సమాచారం. ఈ వారం చివర్లో సాల్ట్ భారత్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ సాల్ట్ గాయపడిన సంగతి తెలిసిందే. అతడి వేలికి గాయం అవ్వడంతో ఏప్రిల్ 18న చికిత్స కోసం స్వదేశానికి వెళ్లిపోయాడు. ప్రస్తుతం అతడు కోలుకున్నట్లు సమాచారం. అయితే శుక్రవారం ఆర్సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తన చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు సాల్ట్ అందుబాటులో ఉంటాడా? లేదా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. సాల్ట్ గైర్హాజరీలో బెథెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. ఆడిన ఏడు మ్యాచుల్లోనూ అతడు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయాడు. విరాట్ కోహ్లీతో కలిసి ఓపెనింగ్ చేసిన బెథెల్.. ఏడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 96 పరుగులు చేశాడు. సాల్ట్ రాకతో.. సాల్ట్ తిరిగి జట్టులో చేరితే.. బెథెల్‌పై వేటు పడే అవకాశాలు ఉన్నాయి. సాల్ట్ ఆడిన ఐదు మ్యాచుల్లో 194 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. అయితే కేకేఆర్‌తో మ్యాచ్ సందర్భంగా ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ కూడా గాయపడిన సంగతి తెలిసిందే. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే పాటీదార్ ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లు సాధించిన బెంగళూరు జట్టు టాప్-2లో నిలిచే అవకాశాలు బలంగా ఉన్నాయి.

## బిజినెస్

# ఇక ఈపీఎఫ్ విత్‌డ్రా ఈజీ




న్యూఢిల్లీ, మే 20: ఖాతాదారులు తమ ఈపీఎఫ్ సొమ్మును మరింత సులువుగా, వేగంగా ఉపసంహరించుకొనే అవకాశం రానున్నది. త్వరలోనే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సభ్యులు ఈపీఎఫ్ ఖాతాల్లోని నగదును నేరుగా తమ బ్యాంక్ అకౌంట్లలోకి బదిలీ చేసుకోవచ్చని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు. త్వరలో యూపీఐతో బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) ఖాతాదారులు తమ ఈపీఎఫ్ సొమ్మును మరింత సులువుగా, వేగంగా ఉపసంహరించుకొనే అవకాశం రానున్నది. త్వరలోనే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సభ్యులు ఈపీఎఫ్ ఖాతాల్లోని నగదును నేరుగా తమ బ్యాంక్ అకౌంట్లలోకి బదిలీ చేసుకోవచ్చని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు. ఇప్పటికే ఈ మేరకు ప్రయోగం విజయవంతంగా పూర్తిచేసినట్టు మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. ఈపీఎఫ్ నగదును వాడుకోవాలని భావించినవారు తమ ఈపీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బ్యాంక్ ఖాతాలోకి పరిమితి మేరకు, నిబంధనలకు లోబడి నగదు మొత్తాలను యూపీఐ యాప్స్‌పై పిన్ నంబర్‌ను వినియోగించి సులభంగా పంపించుకోవచ్చన్నారు. ఆపై ఆ నగదును ఏటీఎంల నుంచి ఎప్పట్లాగే తీసుకోవచ్చని వెల్లడించారు. ప్రస్తుతం ఈపీఎఫ్‌వో సభ్యులు తమ ఈపీఎఫ్ ఖాతాల్లోని నగదును ఉపసంహరించుకోవాలంటే ఆన్‌లైన్‌లో విద్య, వివాహ, గృహ, ఆరోగ్య సమస్యల కారణాలను చూపుతూ క్లెయిమ్ చేసుకోవాల్సి వస్తున్నది. దీని పరిష్కారానికి కనీసం 3 నుంచి 5 రోజుల సమయం పడుతున్నది. ఈ క్రమంలో యూపీఐ ద్వారా ఈపీఎఫ్ నగదు ఉపసంహరణలు సభ్యులకు గొప్ప ఊరటనివ్వనున్నాయి. కాగా, ఈపీఎఫ్ నగదు ఉపసంహరణలను మెరుగుపర్చడానికి ఈపీఎఫ్‌వో గత కొన్నేండ్ల నుంచి ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. పేపర్ వర్క్‌ను కుదించడమేగాక, ఆన్‌లైన్ సెటిల్మెంట్లకు వీలు కల్పించింది. ఈ క్రమంలోనే ఆటో-సెటిల్మెంట్ విధానంలో నగదు ఉపసంహరణలకున్న పరిమితిని లక్ష రూపాయల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచింది. ఇదిలావుంటే సభ్యులకు మెరుగైన సేవలను అందించేందుకు వాట్సాప్‌నూ ఈపీఎఫ్‌వో విస్తృతంగా వినియోగించుకోవాలని చూస్తున్నది.

# ఎయిర్‌టెల్ ప్రత్యేక పోస్ట్‌పెయిడ్ ప్లాన్లు




న్యూఢిల్లీ, మే 20:ప్రముఖ టెలికాం సేవల సంస్థ ఎయిర్‌టెల్..పోస్ట్‌పెయిడ్ యూజర్ల కోసం నూతన సేవలను ఆరంభించింది. ప్రయారిటీ పోస్ట్ పెయిడ్ పేరుతో ఈ సరికొత్త సేవలకు శ్రీకారం చుట్టింది. ఎయిర్‌టెల్ ప్రత్యేక పోస్ట్‌పెయిడ్ ప్లాన్లు. ప్రముఖ టెలికాం సేవల సంస్థ ఎయిర్‌టెల్..పోస్ట్‌పెయిడ్ యూజర్ల కోసం నూతన సేవలను ఆరంభించింది. ప్రయారిటీ పోస్ట్ పెయిడ్ పేరుతో ఈ సరికొత్త సేవలకు శ్రీకారం చుట్టింది. ఈ సేవల కింద అంతరాయం లేని, నమ్మకమైన కనెక్టివిటీ లభించనున్నదని ఒక ప్రకటనలో వెల్లడించింది. 5జీ నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీలో భాగంగా ఈ నూతన సేవలను ప్రారంభించినట్టు కంపెనీ ఎండీ, సీఈవో శశ్వంత్ శర్మ తెలిపారు. ఇలాంటి నూతన సేవలు ప్రారంభించిన తొలి దేశీయ సంస్థ ఎయిర్‌టెల్ కావడం విశేషమన్న ఆయనడ అన్ని పోస్ట్‌పెయిడ్ ప్లాన్లకు ఎయిర్‌టెల్ ప్రయారిటీ సేవలు లభించనున్నాయని చెప్పారు. ఇప్పటికే సంస్థకు చెందిన పోస్ట్‌పెయిడ్ సేవలు వినియోగిస్తున్న యూజర్లు ఆటోమేటిక్‌గా ఈ సేవల పరిధిలోకి రానున్నట్టు తెలిపారు. ప్రీపెయిడ్ యూజర్లు లేదా ఇతర నెట్‌వర్క్ కస్టమర్ల ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ సేవలు పొందాలంటే కంపెనీ యాప్ లేదా స్టోర్లను సంప్రదించాలని సూచించింది. ఈ ప్లాన్లు రూ.449 మొదలుకొని రూ.1,749 లోపు లభించనున్నాయి. ఆయా ప్లాన్ల కింద అపరిమిత కాల్స్, డాటాతోపాటు 3 వేల ఎస్ఎంఎస్‌లు, స్పామ్ అలర్ట్ లభించనున్నాయి. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్, యాపిల్ టీవీ, నెట్‌ఫ్లిక్స్ కూడా సబ్‌స్క్రిప్షన్ ఫీజుతో పొందవచ్చును. ఇప్పటికే సంస్థ అమెరికా, సింగపూర్, బ్రిటన్, మలేషియా దేశాల్లో 5జీ సేవలను ప్రారంభించింది.

# తారెత్తిస్తున్న ధరలు -విజృంభించిన టోకు ద్రవ్యోల్బణం

42 నెలల గరిష్ఠానికి సూచీ

ఏప్రిల్‌లో 8.3 శాతంగా నమోదు

గల్ఫ్ యుద్ధంతో ఇంధన సెగ



ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్నది. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గత నెలలో ఏకంగా 42 నెలల గరిష్ఠాన్ని తాకింది. ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్నది. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గత నెలలో ఏకంగా 42 నెలల గరిష్ఠాన్ని తాకింది. ఏప్రిల్‌లో 8.3 శాతంగా నమోదైనట్టు గురువారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు నెల మార్చిలో 3.88 శాతంగానే ఉండగా, నిరుడు ఏప్రిల్‌లో 0.85 శాతంగానే ఉండటం గమనార్హం. గల్ఫ్ వార్ దెబ్బ అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావం.. భారత్‌పై స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ వార్‌తో అటు ఇంధన ఉత్పత్తికి, ఇటు సరఫరాకు ఇబ్బందులు ఏర్పడటంతో అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు పరుగులు పెడుతున్నాయి. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండటంతో.. గ్లోబల్ మార్కెట్‌లో ఎగసిపడుతున్న క్రూడాయిల్ రేట్లు భారతీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. పెరిగిన ద్రవ్యోల్బణం గణాంకాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఏప్రిల్‌కుగాను ఇటీవల విడుదలైన రిటైల్ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం కూడా పెరిగింది తెలిసిందే. 3.48 శాతంగా నమోదైంది. నగల ధరలు, ఇతరత్రా గృహోపకరణాలు, ఆహారోత్పత్తుల రేట్లు పెరిగినట్టు తేలింది. లోహాలు, రసాయనాలు, టెక్స్‌టైల్ రంగాల ఉత్పత్తుల రేట్లు పెరిగాయని, దీంతో కొత్త సిరీస్‌లో గరిష్ఠంగా ద్రవ్యోల్బణ గణాంకాలు నమోదైనట్టు సంబంధిత అధికార వర్గాలు చెప్తున్నాయి.

# విడుదలైన 12 రోజులకే ఓటీటీలోకి

డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేస్తున్న లావణ్య త్రిపాఠి 'సతీ లీలావతి'! మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు', వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్ట్స్' (ూబఅ చీఞ)తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా, నేటి (మే 20) నుంచే తెలుగుతో




పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పెళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం. వివాహ బంధంలో ఉండే లోపాలను, సమస్యలను కామెడీ టచ్‌తో చూపించిన ఈ చిత్రం థియేటర్లలో మిస్ అయిన హోమ్ ఆడియన్స్‌కు ఓటీటీలో మంచి వినోదాన్ని అందిస్తుందని మేకర్స్ నమ్ముతున్నారు. ఈ చిత్రంలో నరేశ్ వికె, మడోన్నా సెబాస్టియన్, వీటీవీ గణేశ్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్ వంటి ప్రముఖ నటీనటులు ఇతర కీలక పాత్రల్లో నటించగా, మెలోడీ బ్రహ్మ మిక్కీ జే మేయర్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై ఎం. నాగ మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు.

# తారక్ బర్త్‌డే జోష్

## షేక్ చేస్తున్న స్పెషల్ మ్యాషప్స్




గ్లోబల్ స్టార్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న నందమూరి అభిమానుల హంగామా నెక్స్ట్ లెవెల్‌కు చేరుకుంది. గ్లోబల్ స్టార్, మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న నందమూరి అభిమానుల హంగామా నెక్స్ట్ లెవెల్‌కు చేరుకుంది. తారక్ బర్త్‌డేను పురస్కరించుకుని చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు సరికొత్త సర్ప్రైజ్‌లతో అభిమానుల్లో మరింత జోష్ నింపుతున్నాయి. ఇందులో భాగంగా టాలీవుడ్ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'గీతా ఆర్ట్స్' మరియు ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజింగ్ సంస్థ 'శ్రేయాస్ మీడియా' ఎన్టీఆర్ కెరీర్‌లోని బెస్ట్ మూమెంట్స్‌తో రూపొందించిన పవర్‌ఫుల్ బర్త్‌డే మ్యాషప్ వీడియోలను విడుదల చేశాయి. ముందుగా శ్రేయాస్ మీడియా విడుదల చేసిన వీడియో యూట్యూబ్‌లో దుమ్మురేపుతోంది. ఎన్టీఆర్ సినీ ప్రస్థానంలోని ఐకానిక్ మాస్ సీన్స్, ఆయన పలికిన పవర్‌ఫుల్ డైలాగ్స్, వెండితెరపై ఆయన వేసిన మైండ్ బ్లోయింగ్ స్టెప్పులను కలగలిపి ఈ మ్యాషప్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్‌లో వస్తున్న హై-వోల్టేజ్ మ్యూజిక్ తారక్ ఎలివేషన్ సీన్స్‌కు పీక్స్ అనిపించేలా ఉంది. 'హ్యాపీ బర్త్‌డే ఎన్టీఆర్' అంటూ శ్రేయాస్ మీడియా లీడ్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. మరోవైపు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ సైతం నందమూరి అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చింది. అంటూ గీతా ఆర్ట్స్ అధికారికంగా వదిలిన స్పెషల్ మ్యాషప్ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఎన్టీఆర్ నటనలోని నవరసాలను, ఆయనకున్న అసాధారణమైన క్రేజ్‌ను ఎలివేట్ చేస్తూ ఈ వీడియోను కట్ చేశారు. నటనలో తారక్‌ను కొట్టేవాడే లేడనే రేంజ్‌లో ఉన్న విజువల్స్ మరియు గీతా ఆర్ట్స్ పంపిన పుట్టినరోజు శుభాకాంక్షలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

# స్పిరిట్‌లో సైలెంట్ వార్



దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ నిర్మాణం జరుపుకుంటున్న పానిండియా చిత్రాల్లో ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం ముందు వరుసలో ఉంటుంది. దేశవ్యాప్తంగా భారీ అంచనాల నడుమ నిర్మాణం జరుపుకుంటున్న పానిండియా చిత్రాల్లో ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందుతున్న 'స్పిరిట్' చిత్రం ముందు వరుసలో ఉంటుంది. ఈ ప్రెస్టేజియస్ మూవీ కోసం అభిమానులే కాదు, సగటు ప్రేక్షకులు సైతం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. పూర్తి కాప్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మునుపెన్నడూ చూడనటువంటి రూత్‌లెస్ పోలీస్ అవతారంలో ప్రభాస్ కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. పోలీస్‌స్టేషన్‌కి సంబంధించిన ఎపిసోడ్‌ని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కిస్తున్నట్లు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఈ ఎపిసోడ్‌లో యాక్షన్ కంటే సైలెన్స్‌తోనే సందీప్ భయపెట్టనున్నారట. ఆద్యంతం సీరియస్ డ్రామాగా ఈ సీక్వెన్స్ సాగుతుందని వినికిడి. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఓబెరాయ్ విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి మధ్య నడిచే వార్ డ్రామా ఉత్కంఠభరితంగా ఉంటుందట. త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 5న గ్రాండ్‌గా విడుదల కానున్నది.

# 'ఐక్య'నా బిడ్డ లాంటిది

హీరో మనోజ్ మంచు ఎన్నో మంచి చిత్రాలతో ఆడియెన్స్‌ని అలరించారు. ఎప్పుడూ ప్రయోగాత్మక చిత్రాల్ని చేస్తూ, డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాల్ని తీస్తూ కోట్లాది మంది అభిమానుల్ని సంపాదిం చుకున్నారు. నేడు (బుధవారం) తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'ఐక్య' పెట్టాలనే ఆలోచన ఎలా వచ్చింది? నేను సూపర్ మ్యాన్‌ని కాదు. అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండకపోవచ్చు. అందుకే ఈ ట్రస్ట్‌ను పెట్టాలని అనుకున్నాం. వాయిస్ లెస్‌కి వాయిస్‌గా ఈ ట్రస్ట్ ఉంటుంది. అలా 'ఐక్య ధైర్య సేనా సమితి' అని పెట్టడానికి చాలా కారణాలున్నాయి. ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం. విభజించుకుంటూ వెళ్తే చివరకు ఏమీ మిగలదు. నా కొడుకు పేరు ధైరవ్, నా బిడ్డ పేరు దేవ సేన ఇలా అందరి పేర్లు కలిపి 'ఐక్య ధైర్య సేనా సమితి' అని పెట్టాం. ఈ ట్రస్ట్ కూడా మాకు ఓ బిడ్డ లాంటిదే. 'ఐక్య' ట్రస్ట్ ఎలా వర్క్ చేస్తుంది? 'ఐక్య'కి ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదు. ఎప్పటి నుంచో ఇలాంటి ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని అనుకున్నాం. దానికి సంబంధించిన నియమాల్ని ఇంకా రూపొందించలేదు. మేం ప్రస్తుతం అదే పనిలో ఉన్నాం. కావాల్సిన నిధి కోసం మేం ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తాం. ఐక్య' ఇతర వివరాల్ని ఎప్పుడు ప్రకటిస్తారు? జూన్ 7న నా కొత్త సినిమా 'రక్షక్' ప్రారంభం కాబోతోంది. ఆ మూవీ ప్రారంభోత్సవం నాడే 'ఐక్య'కి సంబంధించిన అన్ని విషయాల్ని అధికారికంగా ప్రకటిస్తాను. అంతలోపు 'ఐక్య' కోసం మీడియా వారి నుంచి కూడా సలహాలు తీసుకుంటాను. ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎప్పుడు వస్తారు? మేం పుట్టినప్పటి నుంచీ రాజకీయాల్లోనే ఉన్నాం. కొత్తగా రాజకీయాల్లోకి రావడం అని ఏముంది?, వచ్చే ఎన్నికల్లో నా భార్య పోటీ చేస్తారు. మీది, ఎన్టీఆర్, సిరివెన్నెల బర్త్ డే ఒకే రోజు..! నా పుట్టిన రోజుని తారక్ అన్నతో, స్వర్గీయ సిరివెన్నెలతో కలిసి జరుపుకోవడం హ్యాపీ. సిరివెన్నెలకి అంతం అంటూ ఉండదు. ఆయన ఎప్పుడూ మనతోనే ఉంటారు. మనలోనే ఉంటారు. మీరు చేస్తున్న సినిమాల గురించి? డేవిడ్ రెడ్డి, వాట్ ది ఫిష్ వంటి భిన్న సినిమాలు చేస్తున్నాను. అలాగే ప్రస్తుతం నా చేతిలో ఐదారు ప్రాజెక్టులు ఉన్నాయి. ఈనెలలోనే అధికారికంగా ప్రకటిస్తాను. 'మోహన రాగ మ్యూజిక్- బాగా వస్తోంది. ఇప్పటివరకు 4 పాటలు రికార్డ్ అయ్యాయి. మరో 4 పాటలు రెడీ కావాల్సి ఉంది.



# 'హై లెస్సో'-ఓ డిఫరెంట్



'సుడిగాలి సుధీర్'గా పాపులరైన సుధీర్ ఆనంద్ టెలివిజన్, సినిమా రంగాలలో అలరిస్తున్నారు. ఆయన తాజా ప్రాజెక్ట్ 'హై లెస్సో'తో ప్రసన్న కుమార్ కోట దర్శకుడిగా పరిచయం కాగా, వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. హీరోగా సుధీర్ ఆనంద్ నటిస్తున్న ఐదవ చిత్రం ఇది. ఈ చిత్రంలో నటుడు శివాజీ విలన్గా నటిస్తున్నారు. సుధీర్ ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన కొత్త పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ కథలో స్ట్రాంగ్ ఎమోషన్స్ డ్రామా ఉండబోతున్నాయి. సుధీర్ ఆనంద్ ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా, పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 25 రోజుల పాటు కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. ఇందులో ప్రధాన టాకీ పార్ట్‌తో పాటు జాతర సీక్వెన్స్‌లు, ఒక పాటను చిత్రీకరించారు. త్వరలోనే ఏలూరులో 40 రోజుల భారీ షెడ్యూల్ ప్రారంభం కానుండగా, దాంతో మొత్తం షూటింగ్ పూర్తికా నుండి అని మేకర్స్ అన్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com